నేడు శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సెప్టెంబర్ నెల కోటాను జూన్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు జూన్ 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను జూన్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. జూన్ 21న వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన సెప్టెంబర్ నెల కోటాను జూన్ 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. జూన్ 22న అంగప్రదక్షిణం టోకెన్లు ప్టెంబర్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన సెప్టెంబర్ నెల ఆన్ లైన్ కోటాను జూన్ 22వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటావయో వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 18 జూన్ 2024 — 8పేజీలు

ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి

– తిరుపతి, ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి : మొట్టమొదటిసారి మంత్రిగా ,వైద్య అరోగ్య శాఖామాత్యులుగా ప్రమాణ స్వీకారం చేసుకుని, భాధ్యతలని నిన్నటిరోజు స్వీకరించి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం కోసం తిరుమల కి కుటుంబ సమేతంగా విచ్చేశారు. మొట్టమొదటిసారిగా రుయా ఆస్పత్రి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి. రుయా ఆసుపత్రి లోపల మొదటగా అత్యవసర విభాగ వార్డును ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వైద్య చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులను అక్కడ అందుతున్న వైద్యం గురించి, వైద్యులు వైద్యం అందిస్తున్న తీరును గురించి, నర్సింగ్ సిబ్బంది నాలుగో తరగతి సిబ్బంది, వలన ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయి మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. తరువాత ఓపి విభాగమునకు వెళ్లి ఓపి చీటీలు పొందే దగ్గర ఏవైనా సాంకేతిక ఇబ్బందులు కలుగుతున్నాయ, అక్కడ క్యూ లైన్ లో ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు, వైద్యం కోసం అక్కడికి వచ్చిన రోగులు రుయా ఆసుపత్రి నందు మెరుగైన వైద్యం అందుతున్నదని, వారికి కావలసిన మందులు కూడా విరివిగా, అందుబాటులో ఉన్నాయని రోగులు, ప్రజలు మంత్రికి సంతోషపూరకంగా తెలిపారు. ఈ ఎన్ డి ఏ ప్రభుత్వంలో ఇప్పుడు మాకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలకు చెందిన మందులు కూడా అందు బాటులో ఉన్నాయని తెలిపారు. తదుపరి జనరల్ మెడిసిన్ విభాగమునకు వెళ్లి ఇన్ పేషంట్ రోగి వారి సహాయకులను ఇక్కడ అందుతున్న వైద్యం గురించి, కొద్దిసేపు వార్డు లోపలికి వెళ్లి

2లో

ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 6.55 నుండి 7.25 గంటల వరకు మిథున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకుముందు ఉదయం 6.20 నుండి 6.55 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేషపూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు భేరితాడనం, భేరి పూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠిం చారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిం చడం దీని లక్ష్యం. కంకణభట్టార్ శ్రీ సూర్యకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

2

ముక్కంటి ఆలయంలో...

అతిథి 'గ్రహాలు'

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి క్షేత్రాన్ని దక్షిణ కైలాసమని.. దక్షిణ కాశీ అని.. శివానందైక నిలయమని... సత్యవ్రత భాస్కర క్షేత్రం అని... రాహు కేతు క్షేత్రమనే పేర్లతో పిలుస్తారు. రాహు కేతు పూజలకు ప్రసిద్ధి కావడంతో రాహు-కేతు క్షేత్రంగా మారింది. అయితే ఆలయంలో పనిచేసే కొందరు అధికారులు, సిబ్బంది రాహు-కేతువులను మించి వ్యవహరిస్తున్నారు. వీరి వలన ఆలయానికి అపఖ్యాతి, నష్టం వస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భక్తులు అవస్థలు పడుతున్నా స్పందించడం లేదు. ఆలయానికి ప్రతి రోజూ సగటున 30 వేల మందికి పైగా భక్తులు వస్తున్నారు. నాలుగు వేలకు పైగా రాహుకేతు పూజలు

2

ఓర్పుకు త్యాగానికి ప్రతీక ఈదుల్ అజ్హా బక్రీద్

విశాలాంధ్ర - రామకుప్పం : ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగను పురస్కరించుకుని సోమవారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని లింగాపురం, గెర్నపల్లి, గొరివి మాకనపల్లి, రాజుపేట, కొంగనపల్లి, చెల్దిగానిపల్లి, విజలాపురం, కెంచనబల్ల, బళ్ళ, గోవింద పల్లి, ముద్దనపల్లి, పెద్దూరు, తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రమ్మైన రామకుప్పం లో ని జామియా, మదీనా, మరియు మక్కా మసీదుల కు చెందిన పిల్లలు పెద్దలు కొత్త బట్టలు ధరించి మక్కా మరియు మదీనా రెండు మసీదుల నుండి మత పెద్దల ఆధ్వర్యంలో పురవీధుల గూండా అల్లాహ్ నామస్మరణ చేసుకుంటూ జామియా మసీదు కు చేరుకుని అక్కడి నుండి అందరూ కలిసి ఈద్గా మైదానానికి చేరుకున్నారు.

2

ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి

(మొదటి పేజీ తరువాయి) వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లు ఉన్న సిబ్బంది, ఇక్కడ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, చిరునవ్వుతో మమ్మల్ని పలకరించి, మెరుగైన వైద్యం అందిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు . సంతోషం వ్యక్తపరిచారు. ఆరోగ్యశాఖ మంత్రి రోగి సహాయకులతో , కొద్దిసేపు వార్డు నందు ఆసుపత్రిలో ఉన్న లోటుపాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు.రోగి సహాయకులు ఎండాకాలంలో కొద్దిపాటి నీటి సమస్య కలుగుతున్నదని , అది మెరుగుపరిచినట్లయితే రుయా ఆసుపత్రి ప్రైవేట్ ఆస్పత్రుల కన్నా మెరుగ్గా ఉంటుందని మంత్రికి తెలిపారు.మంత్రి వెంటనే సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ను పిలిచి నీటి సమస్య రాకుండా, రోగులకు వారి సహాయకులకు నీటిని అందుబాటులో ఉంచాలని, అందులో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే, వెంటనే నీటి ఎద్దటిని, దానికి కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని రుయా సూపర్నెంట్ గా తెలిపారు.రుయా ఆసుపత్రికి రేడియాలజీ డిపార్ట్మెంట్ ను మెరుగుపరచవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా రుయా సూపర్నెంట్ సమావేశ మందిరంలో మంత్రిగారు కొద్దిసేపు వైద్యులతో, ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్, డిప్యూటీ సూపర్నెంట్ డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరితో కొద్దిసేపు రుయా ఆసుపత్రి అభివృద్ధి గురించి చేయవలసిన పనుల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం, మరియు ఆంధ్రప్రదేశ్లోని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పేద రోగుల కొరకు, వైద్యములో, వైద్య విద్యలో, పెనుమరుపులు తీసుకుని వచ్చి ఇటు పేద రోగులకు, వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు , మెరుగైన వైద్యం అందించడానికి పెద్దపీట వేస్తున్నట్టు అయినా తెలిపారు.త్వరలో రుయా ఆసుపత్రికి పేద రోగుల కొరకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే విధముగా ముందుకు తీసుకొని వెళ్లే ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రుయా ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోగులకు మెరుగైన వైద్యం అందుతుందని స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు.రుయా సూపరిటెండెంట్ కు, ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు, నర్సింగు , పారామెడికల్, నాలుగవ తరగతి సిబ్బందికి పేద రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్న వారికందరికీ శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి సమావేశంలో ఆసుపత్రికి సంబంధించిన విషయాలు అన్ని కూడా కూలంకషంగా చర్చించుకుంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు , భాను ప్రకాష్ రెడ్డి, చిట్టిబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, అజయ్ కుమార్, జనసేన నాయకులు,రుయా ఆసుపత్రి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బంది మరియు ఎస్ వి వైద్య కళాశాల వి ఆర్ ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

18న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

(మొదటి పేజీ తరువాయి) తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా సెప్టెంబర్ నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జూన్ 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది.జూన్ 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలసెప్టెంబర్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జూన్ 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల..తిరుమల, తిరుపతిలలో ఆగస్టు నెల గదుల కోటాను జూన్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.జూన్ 27న శ్రీవారి సేవ కోటా విడుదలజూన్ 27న తిరుమల తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్లైన్లో విడుదల చేయనున్నారు.హ్ట్టజుం:్ౌ/ఎవఋఖ్ప్ముఋఎం.ఖజా.్రశజ.అఅ వెబ్సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

అతిథి 'గ్రహాలు'

(మొదటి పేజీ తరువాయి) జరుగుతున్నాయి. వసతి గదుల సౌకర్యం మాత్రం చాలా తక్కువ. ఉన్న గదులను కూడా సక్రమంగా వినియోగించడం లేదు. నిర్వహణ లోపాల వల్ల కొన్ని గదులు అధ్వానంగా ఉన్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్న గదులను కొందరు రిజర్వు చేసుకోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు. జ్ఞాన ప్రసూనాంబ సదన్ కింది భాగంలో ఉన్న 7 గదులను భక్తులకు అద్దెకు ఇవ్వడం లేదు. అంతేగాకుండా ఎనిమిదవ నంబరు గదిని కూడా అద్దెకు ఇవ్వడం లేదు. గతంలో ఈవోగా పనిచేసి బదిలీ అయిన కేవీ సాగర్ బాబు 19 నెలల పాటు అతిథి గృహంలో ఉండి వెళ్లారు. ప్రస్తుతం ఈఈ సూకరత్నం సుమారు 10 నెలలుగా 8 నెంబర్ గదిలో ఉంటున్నారు. భక్తులకు అద్దెకు ఇస్తే ఆలయానికి ఆదాయం వస్తుంది. అధికారులుగా వస్తున్న వారు అతిథి గృహాల్లో తిష్ట వేస్తున్నారు. సంవత్సరాల తరబడి అతిథి గృహాల్లో నివాసం ఉండడానికి వీల్లేదు. భక్తుల సౌకర్యం కోసం నిర్మించిన అతిథి గృహాల్లో అధికారులు నివాసాలుగా మార్చడం ఎంతవరకు సబబో వారికే తెలియాలి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు నుంచి టెండర్లు లేకుండా... అంచనాలు లేకుండా... అనవసర పనులు చేయడం... కోట్ల రూపాయలు బిల్లులు చేయడం... అవినీతి ఆరోపణలు రావడం... అయినా స్పందించక పోవడం జరుగుతూనే ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. అదే కాకుండా స్థానికంగా కూడా నాయకత్వం మారింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని అతిథి గృహాల్లో అధికారులు నివాసం ఉండకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కూడా ఉంది.

ఓర్పుకు త్యాగానికి ప్రతీక ఈదుల్ అజ్హా బక్రీద్

(మొదటి పేజీ తరువాయి) అనంతరం మత గురువు ఉమీ మౌల్వీ అక్బర్ సాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సామూహిక ప్రార్ధనలు చేశారు అనంతరం ముస్లిం ల పవిత్ర గ్రంథమైన ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు ఇందులో భాగంగా ప్రవక్త ఇబ్రహీం అలైహిసలాం అల్లా యొక్క ఆ సిరసా వహిస్తూ తన కుమారుడైన యిస్మాయిల్ అలైహిసలాం ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన ఘట్టాలను చదివి వినిపించారు అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం ఖబరస్థాన్ కు చేరు కుని మరణించిన తమ పూర్వీకుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకున్నారు అనంతరం వారి వారి ఇళ్లకు చేరుకుని సున్నతే ఇబ్రహీం (ఖుర్బానీ) పొట్టేళ్లను కోసి మాంసం పంచిపెట్టారు కాగా అఖిలపక్ష నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు . కార్యక్రమం లో మత పెద్దలు అబ్దుల్ సాబ్, సైపుల్లా సాబ్, అబ్దుల్ ఖుద్దూస్ సాబ్, సనావుల్లా సాబ్, జలీల్ సాబ్, ఎహసాన్, (అముల్లు) హసేన్ సాబ్, తన్వీర్ పాషా, హిదాయత్ బాషా, రైస్ మిల్ నూర్ అహ్మద్, టైలర్ షఫీ ఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ప్రారంభమైన అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర –చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తనగరంలో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షన్మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లు అన్న క్యాంటీన్ ను పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద్ రావు వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ను పున ప్రారంభించడం శుభదాయకం అన్నారు. చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావు వర్చ్యోల్ విధానం ద్వారా మాట్లాడుతూఎందరో పేదవాళ్ల కడుపు నింపిన అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభించడం సంతోషదాయకమని ఎందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు ఆయన సంతకం చేశారు. ఈ నేపధ్యంలో సోమవారం చిత్తూరు లో అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పేదల ప్రభుత్వం టిడిపి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో నిరుపేద అన్నార్తులకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిన పేదల పెన్నిధి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, నగర కమిషనర్ అరుణ, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ మేయర్ కటారి హేమలత టిడిపి నేతలు చంద్ర ప్రకాష్ ,సురేంద్ర కుమార్, మోహన్ రాజ్, తదితర నేతలు భారీ సంఖ్యలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం జరిగింది. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్ద శేషవాహన సేవ వైభవంగా జరుగనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, ఏఈఓ శ్రీ రమేష్, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపుతో మొక్కులు తీర్చుకుంటున్న తెలుగుదేశ నాయకులు

విశాలాంధ్ర - గుడిపాల : శ్రీవారికి తల నీలాల సమర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు. తిరుమలకు మహా పాదయాత్రలో భాగంగా మూడవరోజు తిరుమల చేరుకుని స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చంద్రబాబు నాయుడుని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించినందుకు స్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు. తలనీలాలు సమర్పించిన వారిలో గోళ్ళ హేమాద్రి నాయుడు వేలూరు పార్ధసారథి నాయుడు ,జగదీశ్వర్ నాయుడు, ప్రకాష్ నాయుడు ,నవీన్ బాబు, దినకర్, రజనీకాంత్, మునిరాజు నాయుడు, హేమచంద్ర నాయుడు

ఆత్మీయుని ఇంట్లో ఆతిథ్యం స్వీకరించిన ' కన్నా '

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి సోమవారం విచ్చేసిన సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ తన చిరకాల మిత్రుడు స్వర్గీయ శాంతారామ్ జె. పవార్ ఇంట్లో ఆతిథ్యం స్వీకరించారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించే పవార్ కుటుంబం అంటే తనకు ఎంతో అభిమానం అని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. రాజకీయాల్లో మార్పులు వస్తుంటాయి... పోతుంటాయని వాటిని గురించి పట్టించుకోవాల్సిన పనిలేదని మిత్రుడు శాంతారాం జె. పవార్ అనే వాడని వివరించారు. మంచి తనానికి మారు పేరైన శాంతా రామ్ మన మధ్య లేకపోవడం తీరని లోటుగా మిగిలిపోయిందన్నారు. ఈ కుటుంబానికి తన వంతు సహకారం ఎప్పుడూ వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ గ్రూప్ డైరెక్టర్ జనార్ధన్ రావు జె. పవార్, సిద్దార్థ్ జె. పవార్, జీవీ రమణ మూర్తి (స్వామి), పట్టోళ్కర్ మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మన్నారుపోలూరులో ఘనంగా ఈద్గా

విశాలాంధ్ర - సూళ్లూరు పేట : బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లిం మత పెద్దలు మన్నారుపోలూరులో ఘనంగా ఈద్గా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ మంచి జరగాలని ఆ అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఎంతో ఆప్యాయతగా అలింగనం చేసుకుంటూ కురాన్ లో బోధించిన బోధనలను తెలుపుకుంటూ శాంతిని నెలకొల్పేల తమ జీవన ప్రమాణాలు కొనసాగాలని అల్లాని ప్రార్ధించారు. సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ఈద్గాలో పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. చిత్తూరు నగరంలోని స్థానిక గూలింగ్స్ పేట వద్ద గల మసీదు నందు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొని చిత్తూరు నియోజవర్గం ముస్లిం సోదర సోదరీమణులకు శ్రేయోభిలాషులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కొల్లా గుంటలో మాతమ్మ జాతర

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని కొల్లగుంట ఆది ఆంధ్ర వాడలో సోమవారం మాతమ్మ జాతర అత్యంత వైభవంగా గ్రామస్థల ఆధ్వర్యంలో. నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామం అంత విద్యుత్ కాంతులతో నిండిపోయింది అమ్మవారిని దర్శించుకున్న వారిలో రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి జనార్దన్ రాజు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోదరుడు నిధి, జిల్లా మాజీ డి ఎల్ డి ఏ ఛైర్మన్ తిరుమలనాడ్, బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దాము, పొద్దుటూరు రాజా, హరి, తదితరులను ఆ గ్రామస్తులు సుమన్ సాలుల కప్పి సన్మానించారు.

ఆరోగ్య శాఖ మంత్రి పుష్పగుచ్చం శాలువా తో ఘనంగా సత్కరించిన అంబేద్కర్ గ్లోబల్ లా కాలేజీ చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి రూరల్ : అంబేద్కర్ గ్లోబల్ లా కాలేజీ చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి పూర్వ విద్యార్థి సత్యం కుమార్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి పుష్పగుచ్చం శాలువా తో ఘనంగా సత్కరించారు అలాగే ఆయన మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కొనియాడారుసత్య కుమార్ యాదవ్ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రిగా కావడం శుభ పరిణామం అంబేద్కర్ న్యాయ కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి హర్షం.... రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖమాత్యులుగా సత్య కుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టి తిరుమలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదం , మొ క్కులు చెల్లించుకునేందుకు తిరుమల తిరుమల విచ్చేసిన సందర్భంగా అంబేద్కర్ న్యాయ కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి ఆయన కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పారెడ్డి అంబేద్కర్ కళాశాల చైర్మన్ మాట్లాడుతూ తమ వద్ద విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి సత్యకుమార్ యాదవ్ గారు తమ కళ్ళముందే అత్యున్నత స్థాయికి చేరుకొని రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు తమ పూర్వ విద్యార్థి ఇంత స్థాయికి ఎదగడాన్ని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆయన భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ కూడా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి ,సామంచి శ్రీనివాసు, కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యాన్నిధ్వంసం చేసిన పోలీసులు

విశాలాంధ్ర – పుంగనూరు: పుంగనూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు కాబడిన 39 అక్రమ మద్యం కేసులకు సంబంధించిన 494 లీటర్ల కర్ణాటక మద్యాన్ని పట్టణ శివారు ప్రాంతంలో ఎస్సీబీ సూపర్నెంట్ శ్రీధర్ రావు అర్బన్ సీఐ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగింది సుమారు వీటి విలువ 44900 రూపాయలు ఉంటుందని వారు పేర్కొన్నారు.

త్యాగం ఆచారం కలబోసిన మిశ్రమమే బక్రీద్

విశాలాంధ్ర – చౌడేపల్లి : త్యాగం ఆచారం కలబోసిన మిశ్రమమే బక్రీద్ అంటూ ముస్లిం పెద్దలు ప్రార్థనలు చేశారు సోమవారం బక్రీద్ ను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు చౌడేపల్లి పట్టణంలోని రెండు మసీదుల నుంచి ముస్లింలు ర్యాలీగా చెడుగుట్టపల్లి మార్గంలోని ఈద్గా వద్దకు వెళ్లి మత పెద్దల సమక్షంలో విశేష ప్రార్థనలు చేశారు అదేవిధంగా దాదేపల్లి ఖాన్సాబ్ మిట్ట బిల్లేరు చింతమాకులపల్లి లద్దిగం కోటూరు తదితర ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు ఆయా గ్రామాలకు సమీపంలోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అందరూ సోదర భావంతో ఆ లింగనం చేసుకొని సహపంక్తి భోజనాలు నిర్వహించారు

డాక్టర్ టి. జనార్దన్ కు ఘన సన్మానం – ఆత్మీయుల అభినందన

విశాలాంధ్ర – తిరుపతి : సీనియర్ జర్నలిస్టు, కమ్యూనిస్టు నేత సేవా తత్పరుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి తూపల్లె జనార్దన్ కు ఇటీవల ఎస్ వి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసిన నేపథ్యంలో తిరుపతిలోని సీనియర్ జర్నలిస్టులు,శ్రేయోభిలాషులు సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలోని గ్రంథాలయంలో ఆయనకు ఘన సన్మానం చేశారు. సీనియర్ జర్నలిస్టు గుండ్రాజు సుకుమార్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్ ఆత్మీయ స్నేహితులు, సన్నిహితులు హాజరై అభినందనలు తెలియజేశారు. సుదీర్ఘకాలం తర్వాత డాక్టరేట్ పొందడం ఆయన పట్టుదలకు నిదర్శనమని, అనుకున్నది సాధించాలనే తపన ఆయనకే సాధ్యమని పలువురు కొనియాడారు. జర్నలిస్టు నాయకుడిగా, కమ్యునిస్టు పార్టీ నేతగా అందరికీ అందుబాటులో ఉంటూ సేవే లక్ష్యంగా ప్రేమాభిమానాలు పంచుతూ అందరివాడిలా మెలుగుతూ కీర్తి ప్రతిష్టతలు సంపాదించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా// వి.కృష్ణమూర్తి , ఎపియుడబ్ల్యుజె అధ్యక్షులు డా// ప్రసాద్, జర్నలిస్టు నేతలు ఆలూరు గిరిధర్ ,నరేందర్ రెడ్డి ఆదిమూలంశేఖర్,లక్ష్మీపతిచెంగల్‌రాయులు, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు ఎం. మంజునాథ్ చిత్తూరు సిపిఐ కార్యదర్శ యస్. నాగరాజు తది తరులు డాక్టర్ జనార్దన్ అకుంఠిత దీక్షతో సాధించిన డాక్టరేట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువా కప్పి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ టి. జనార్దన్ మాట్లాడుతూ విద్యను అభ్యసించేందుకు వయస్సు కొలమానం కాదని ,విద్యతో ఎన్నో పనులను సుసాధ్యం చేసి ప్రగతి చెందవచ్చు నని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సన్నిహితులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పి హెచ్ డి పూర్తిచేసేందు కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో న్యాయవాది వృత్తిని చేపట్టాలని లక్ష్యంతో ఎల్ ఎల్ బి ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, చిత్తూరు నగర సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే నాని సతీమణిసుధారెడ్డిడాక్టర్ టి.జనార్ధన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పూజలు



విశాలాంధ్ర – చౌడేపల్లి : చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండ మారి సమీపంలో గల అగ్రహారం మెట్టపై వెలసిన విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు అభిషేక ప్రియుడు పరమశివుడికి ఉదయాన్నే ప్రధానార్చగల ఆధ్వర్యంలో అభిషేకము అలంకరణ చేశారు ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు ఆలయ నిర్మాణ దాత మనోహర్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు నిత్యం పూజలు జరిగే ఆలయానికి భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనోహర్ కోరారు

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ పదవికి యారాశి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా

– అదే బాటలో పాలకమండలి సభ్యులు రాజీనామాలు

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరిలో వెలసిన సత్యదేవత శ్రీ మూల స్థానఎల్లమ్మ ఆలయ చైర్మన్ పదవికి యారాసి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా చేశారు. అదే బాటలో పాలకమండలి సభ్యులు కూడా రాజీనామాలు చేశారు. మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి సహకారంతో టీటీడీ, ఎండోమెంట్, తుడా, ఎమ్మెల్యే నిధులతో ఆలయ పునర్నిర్మాణం కొరకు భక్తులు (దాతలు) విరాళాలుతో చరిత్రలో నిలిచిపోయే విధంగా మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వేసి ఆలయ సాంప్రదాయాలు పాటిస్తూ భక్తులకు సౌకర్యాలు ,అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసామని పేరాసి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం భక్తులకు దాతలతో ఉచిత అన్నదానం, ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో సాయంత్రం కొత్తగా ఊంజల సేవ ఏర్పాటులాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన యారాశి ప్రభుత్వం మారటంతో తప్పని పరిస్థితుల్లో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేస్తున్నట్లు యారాశి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశానని పేర్కొన్నారు. చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఆలయం అభివృద్ధి కొరకు పాలకమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ఉన్న ఆలయం చిన్నది కావడంతో భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో దర్శనం చేసుకునేందుకు భక్తులు అవస్థలు పడుతుండడంతో ఈ సమస్యను పరిష్కరించాలని దిశగా ముందు తరాల వారికి కూడా ఇబ్బంది కలగకుండా మాజీ ఎమ్మెల్యే సహకారం మరియు దాతల సహకారంతో నిర్మాణంతో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం పునర్నిర్మాణం పనులు రాతి కట్టడంతో చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా దాతల సహకారంతో ప్రతి శుక్రవారం భక్తులకు ఉచిత అన్నదానం, సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవా కార్యక్రమం నూతనంగా పాలక మండలి సభ్యుల ఆమోదంతో నూతనంగా ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. చంద్రగిరి గ్రామ దేవతగా వెలిసిన మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ముఖ్యంగా రాహుకాలం పూజలు. అలాగే మద్యపానం (మందు) మానేందుకు ఇక్కడ వచ్చి పూజలు చేసి అమ్మవారి దారం కట్టుకుంటే మందు మానేస్తారని భక్తుల నమ్మకంతో ఉభయ తెలుగు రాష్ట్రాలు మరియు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకుంటున్నారని అన్నారు. ఇందుకు ఆలయ చైర్మన్ గా భక్తులకు సేవ చేసే భాగ్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా మాజీ చైర్మన్ మోహిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ వో పుట్ట రామకృష్ణారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన డాక్టర్ థామస్‌కు ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు

- నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా: ఎమ్మెల్యే డాక్టర్ థామస్

విశాలాంధ్ర -కార్వేటినగరం : గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యేగా ఎన్నికల్లో గెలిచి మొట్టమొదటిసారిగా డాక్టర్ థామస్ కార్వేటి నగరం టిడిపి కార్యాలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాలు పేల్చి తన స్వార్థం పలికారు బీసీ సంఘ సెల్ అధ్యక్షులు రవి యాదవ్ ఆధ్వర్యంలో బాణసంచాలు పేల్చారు. టిడిపి కార్యాలయంలో జనసంద్రతతో నిండిపోయింది. చాలామంది కార్యకర్తలు బయట, లోపల నిలబడుకుని ఉండిపోయారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్ధన రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యా యాదవ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్రెడ్డి, అధ్యక్షులు రవి యాదవ్, సీనియర్ టిడిపి నాయకుడు వాసుదేవ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, మండల ఈటింగ్ సంఘ అధ్యక్షులు వేలాయుదం పవన్ కుమార్, రవిరాజు, చంద్రమౌళి రెడ్డి, సోమశేఖర్ యాదవ్, జయచంద్ర కేశవులు, జగన్నాథం, దాసరి గణేష్, తిరుమలయ్య, పరంధాం, రవికుమార్, పొద్దుటూరు రాజా, సురేష్ రాజు, బాలాజీ, దాము, అన్నామలై, తదితరులు సాలవుల కప్పి సత్కరించారు. అదేవిధంగా నగరి డిఎస్పి మూర్తి, కార్వేటి నగర్ ఎస్ఐ వెంకటకృష్ణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని, ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం యువత ఆధ్వర్యంలో గజమాలను ఎమ్మెల్యేకి వేసి సత్కరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణంరాజు, గిరి, చంద్రయ్య, కుమారస్వామి రాజు, చంగల్ రాయులు, సోము, మురళి, కృష్ణయ్య, సుబ్రమణ్యం రాజు, కుమార్ మొదలి, జనసైనికులు సురేష్ రెడ్డి, రూప్ కుమార్, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కె.ఈ.సి వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ డా. ఎన్ . సునీల్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు . ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ కాలేజ్ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని కళాశాలలో పరిశోధన, సాంకేతికత ఆవిష్కరణ ల ద్వారా 'పరిశ్రమకు సిద్ధంగా ఉన్న' యువతను సృష్టించడం, వారు తమ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందగలగే విదంగా విద్యార్థులు ను తీర్చి దిద్దుతున్నామన్నారు. జన్మదినాన్ని పునస్కరించుకొని విద్యార్థులతో కలసి కేక్ ను కట్ చేయడం జరిగింది, అనంతరం బి.సి.ఎన్ విద్యాసంస్థ లో పనిచేయుచున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని కుప్పం నియోజకవర్గం లోని 30 ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను నగదు బహుమతి తో డా ఎన్ .సునీల్ రాజ, బి.సి.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ.సి నాగరాజ్ సత్కరించడం జరిగింది. రోడ్డుప్రక్కన నిరంతరం ఎండలో వ్యాపారం చేయుచున్న చిరు వ్యాపారులకు ఎండ వేడిమి రక్షణ కల్పించడానికి లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహేష్, సభ్యులతో గొడుగులు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమములో బి.సి.ఎన్ విద్యాసంస్థల సీఈఓ సాగర్ రాజ్ ,కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.భాస్కరన్, కోదండరామయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషపై మక్కువ కల్పిద్దాం

విశాలాంధ్ర - తిరుపతి : విద్యార్థుల్లో మాతృభాష తెలుగు పట్ల అభిరుచి, ఆసక్తి, మక్కువ కలిగించేలా తరగతి గదిలో పాఠ్యబోధన సాగాలని భాస్కర రాజు, నాదెండ్ల శ్రీమన్నారాయణ లు అన్నారు.సోమవారం ఉదయం తిరుపతి నగరంలోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా తెలుగు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పదవ తరగతి పాఠ్య ప్రణాళికలు మరియు నూతన తెలుగు పాఠ్య పుస్తకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విషయం నిపుణులు డాక్టర్ నెమిలేటి కిట్టన్న, గోవిందయ్య , యువశ్రీ మురళి లు పాఠాలు ఇతివృత్తాలు, పాఠ్య బోధన ప్రణాళికలు, పాఠాంత విషయాలు, భాషా, వ్యాకరణాంశాలు, దినచర్య ,పరీక్షలపై తెలుగు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కొత్తగా రూపొందించిన పాఠ్య ప్రణాళికలు, దినచర్య, తెలుగు మార్గదర్శి లను హాజరైన ఉపాధ్యాయులకు అందించారు.ఈ కార్యక్రమంలో జయరాం, ఏడుకొండలు,గురుదేవ్, మూర్తి, శేషగిరిరావు, నరేష్,శరవణ, జ్ఞాన ప్రసూన, కృష్ణయ్య,సరళ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్‌ను సన్మానించిన డా. జనార్ధన్

విశాలాంధ్ర - రేణిగుంట : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ అధ్యక్షుడు డాక్టర్ తేనేపల్లి జనార్ధన్ ఆధ్వర్యంలోని డాక్టర్ల బృందం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ ను సన్మానించారు.నూతనంగా రాష్ట్ర విద్య, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పదవి చేపట్టి మొదటిసారిగా తిరుమల తిరుపతి విచ్చేసిన రాష్ట్ర మంత్రి వై సత్య కుమార్ ను తిరుపతిలో సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ అధ్యక్షుడు డాక్టర్ తేనేపల్లి జనార్ధన్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి అసోసియేషన్ సభ్యులు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీహరి రావు, ఎస్వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్, ఎస్ వి ఆర్ ఆర్ జి హెచ్ సూపరింటెంట్ డాక్టర్ రవి ప్రభు, మెటర్నిటీ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ పార్థసారథి, డి ఎం హెచ్ వో డాక్టర్ శ్రీహరి రావు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకల్లో తెలుగుదేశం నేతలు

విశాలాంధ్ర - గుడిపాల : బక్రీద్ వేడుకల సందర్భంగా సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చెన్నకేశవులు పలువురు మండల నాయకులు మండలంలోని గుర్రాల మెట్ట గ్రామంలో ప్రార్థన నిర్వహించి కేక్ కట్ చేశారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బా నాయుడు. చెన్నకేశవులు. సింగల్ విండో మాజీ డైరెక్టర్ పెద్ద బాబు పాల్గొన్నారు. సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయడమే ముఖ్యమంత్రి నైజం అన్నారు. నేడు బక్రీద్ సందర్భంగా ప్రతి ఒక్కరూ అన్ని కులాల వారితో కలిసిమెలిసి జీవితం సాగించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా గుర్రాల మెట్ట గ్రామంలో బాబు సాహెబ్, ఇంతియాజ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు వందమందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, ముత్తు శంకర్ చౌదరి, మధు తదితరులు బక్రీద్ వేడుకల్లో పాల్గొన్నారు.

ఎం ఎల్ ఎస్ పాయింట్ లను తనిఖీ చేసిన జెసి

విశాలాంధ్ర - చిత్తూరు : ఎం ఎల్ ఎస్ పాయింట్ లలో పంచదార, కందిపప్పు పామ్ ఆయిల్ తదితర నిత్యావసర వస్తువుల ప్యాకింగ్ తూనికలు సరిగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు ఇరువారం లోని ఎం ఎల్ ఎస్ పాయింట్, బంగారుపాలెం మండలం వ్యవసాయ మార్కెట్ వద్ద గల ఎం ఎల్ ఎస్ పాయింట్ ను తనిఖీ చేసి చక్కెర, పామాయిల్, పప్పు నిత్యావసర వస్తువుల ప్యాకింగ్ తూఖాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయము వారి ఆదేశాల మేరకు జిల్లాలోగల అన్ని మండల స్థాయి గోదాముల నందు నిల్వ ఉన్న పంచదార, కందిపప్పు పామ్ ఆయిల్ స్టాక్ యొక్క ప్యాకింగ్ పరిమాణము (తూనికలు) నిర్ధారించుటకు జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ వారి ఆధ్వర్యములో 11 అధికారుల బృందాలను నియమించి అన్ని గోదాములను పరిశీలించి తగు నివేదికలను సమర్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై మోహన్ రావు, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, చిత్తూరు బంగారు పాల్యం సి ఎస్ డి టి లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్నాక్యాంటిన్లను త్వరలో తెరుస్తాం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలోని నాలుగు అన్నా క్యాంటీన్లను త్వరలో తిరిగి తెరిపిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. అన్నా క్యాంటీన్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు ఆక్రమించుని వ్యాపారం చేస్తూ పేదల పొట్ట కొట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నా క్యాంటీన్లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం త్వరలో పునఃప్రారంభించాలని నిర్ణయించడంతో సోమవారం మధ్యాహన్నం స్విమ్స్ ఎదరుగా ఉన్న అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. అన్నా క్యాంటిన్ స్థలంలో ప్రైవేట్ హెూటల్ నిర్వహిస్తుండటమే కాకుండా నెహ్రూమున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ స్థలాన్ని కబ్జా చేసి హెూటల్ నడస్తుండటాన్ని గుర్తించారు. అన్నా క్యాంటీన్లను వెంటనే ఖాళీ చేయాలని లేకుంటే అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం తక్కువ ధరకు అన్నా క్యాంటీన్ల ద్వారా అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదని ఆయన తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్ళలో పేదల పొట్ట కొట్టిందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విమర్శించారు. త్వరలో పేదలకు నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని ఆమె తెలిపారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు వ్యతిరేకంగా అన్నా క్యాంటీన్లను మూసేశారని ఆయన విమర్శించారు. చంద్రబాబు నాయుడు మొదటి ఐదు సంతకాల్లో అన్నాక్యాంటీన్ల పునరుద్ధరణ ఒకటి కావడం చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని నిరూపించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మబ్బు దేవనారాయణ రెడ్డి, పొలకల మల్లిఖార్జున్, మహేష్ యాదవ్, రాజారెడ్డి, ముక్కు సత్యవంతుడు, భరణి యాదవ్, సింగంశెట్టి సుబ్బరాయులు, మన్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలకు ఎంతో పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా 'ఈద్- ముబారక్' తెలియచేయడానికి ఈదుల గుంట ఈద్గా, ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో గల ఈద్గా కు శ్రీకాళహస్తి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వచ్చారు. ఆయన ముస్లింలకు ఈద్-ముబారక్ చెప్పారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని ఈద్గా కమిటీ, ముస్లిం మత పెద్దలు సాదరంగా ఆహ్వానించి. టోపీ, ముస్లిం సంప్రదాయ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముస్లింలకు అండగా ఉండేవారని... తాను కూడా అదే విధంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గత ఐదేళ్లలో ముస్లింలకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదన్నారు. షాదీ మహళ్లు, ఈద్గాలు అభివృద్ధి చేస్తామన్నారు. షాదీ మహళ్లు మరమ్మత్తులు చేయిస్తానని... ఈద్గా మొత్తం జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని హామీ ఇచ్చారు. గత పాలకులు ఈ షామియానా ఖర్చులు కూడా ఇవ్వలేదని... ముస్లిం మత పెద్దలు చెప్పిన వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెంటనే షామియానా ఖర్చులు ఇప్పించామన్నారు. అదే విధంగా వచ్చే పండగ నుంచి ఈద్గా వద్ద మెడికల్ క్యాంపు పెట్టమని ఆదేశించారు. ముస్లింల అభివృద్ధి కొరకు ఏమి కావాలో చర్చించుకుని వస్తే తప్పకుండా చేస్తానన్నారు. ప్రతి ముస్లిం వార్డులోభారీగా మెజారిటీ ఓట్లు వేసినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ముత్తవల్లి అక్రమ భాయ్, అంజాద్ భాషా, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మునిరాజా నాయుడు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షఫీ, జిలానీ భాషా, ఖాదర్ భాషా, మస్తాన్, ఖలీల్ భాషా, బషీర్, అస్మత్, సీఎస్ మస్తాన్, కరీం, ఖాదర్ వలీ, ఫ్రూట్ మీర్జా, తహలీల్, ఆరిఫ్, ముజీబ్, సాజిత్, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

ఏం పురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ సచివాలయ ప్రాంగణంలో బెరాక ఫౌండేషన్ చైర్మన్ కే ఏసుదాసు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి,నవీన్ బృందం కంటి రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి 116 మంది రోగులు పాల్గొన్నారు. వీరందరికీ కంటి పొరలు,దీర్ఘ,అస్వదృష్టి వంటి వివిధ రకాల పరీక్షలను కంటి నిపుణులు నిర్వహించారు.ఈ క్రమంలో 16 మంది రోగులకు కంటి అద్దాలు,ఏడు మందికి డ్రాప్స్,మరో ఐదు మంది రోగులకు ఆపరేషన్కు సిఫార్సు చేశారు.వీరిని చెన్నై కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి తిరిగి గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బెరక ప్రార్థన మందిరం నిర్వాహకులు సుధ,పలువురు కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ను తరలించండి సారు...

జాతీయ రహదారిపై దట్టమైన పొగతో ప్రమాదాలు

విశాలాంధ్ర - తడ : మండల కేంద్రమైన తడ కండ్రిగలో జాతీయ రహదారి ప్రక్కనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల అప్పుడప్పుడు యార్డు తగలబడటంతో దట్టని పొగ రహదారిని కమ్మేస్తూ వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ డంపింగ్ యార్డు తడకండ్రిగ బొడిలింగాల పాడు, తాసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, సచివాలయం,వ్యవసాయ , హౌసింగ్ లాంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో హిందువుల ఆరాధ్య దేవాలయం మైన శివాలయం ప్రక్కన గత ప్రభుత్వాధికారులు ఏర్పాటు చేసిన యార్డ్ వల్ల వాహనదారులు , స్థానిక ప్రజలు డంపింగ్ యార్డ్ తగలబడినప్పుడు వెలువడే దట్ట మైన పొగతో పాటు దుర్వాసన వల్ల ఊపిరాడక ముప్పతిప్పలు పడుతున్న పరిస్థితి నెలకొంటుంది .శివాలయం కు ప్రతినిత్యం వచ్చే భక్తులు ఈ డంపింగ్ యార్డు నుండి వెలువడే దుర్గంధం వల్ల తీవ్ర ఇబ్బందులకు గరవుతున్నారు .ఆలయానికి వచ్చే భక్తులు ఈ డంపింగ్ యార్డు ను ఇక్కడి నుండి తరలించాలని ప్రజా ప్రతినిధులు,అధికార్లకు విన్నవించు కున్నా పట్టించు కోవడం లేదని భక్తులు వాపోతున్నారు .ఈ డంపింగ్ యార్డ్ ను జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలతో పాటు వాహన దారులు ఇలా రోడ్డుపైనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు .ఇప్పటికైనా మారిన ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి ప్రభుత్వ కార్యాలయాలు ,శివాలయం పక్కనున్న డంపింగ్ యార్డ్ ను జనసంచారం లేని సుదూర ప్రదేశానికి తరలించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

మద్వేంకట రామమూర్తి ఆలయంలో లక్ష తులశిదల అర్చన పూజా

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : పట్టణంలో వెలసి ఉన్న శ్రీమద్వెంకట రామమూర్తి స్వామివారి దేవస్థానం లో సోమవారం స్వామి వారికి లక్ష తులసీదళ పూజలు నిర్వహించారు. జేష్ట ఏకాదశి. సర్వ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేదపండితులు సారథ్యం లో లక్ష తులశిదలఅర్చన పూజాలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు ఈ పూజల్లో పాల్గొని భక్తుల చేతులు మీదుగా తులసిదళ పూజలు చేసి శ్రీ స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వినుకొండ అనంతకుమార్ దీక్షితులు అద్వర్యం లో జరిగిన ఈ పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాదిరపాకం సురేష్, పిచిక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఎన్ఎంయు నేతలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను స్థానిక ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు పలువురు సన్మానించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం సత్యవేడు పర్యటన సందర్భంగా ఆర్టిసి ఎన్ఎంయు నేతలు కలిశారు.సత్యవేడు డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ యూనియన్ డిపో గౌరవ అధ్యక్షులు పరమశివం,రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదిమూలమును కలిసి పూలమాల వేసి సాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అవసరమైతే ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానన్నారు.బస్సులను సక్రమంగా నడిపి ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించే బాధ్యత కార్మికులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీసీస్ డిలిగేట్ సురేశ్,రీజినల్ మెంబెర్ కె.ర్.కృష్ణ, డిపోసెక్రెటరీ స్.వెంకటేసులు,గారెజ్ సెక్రటరీ స్.శేఖర్,లోకేష్,బిటి ప్రకాష్, గోపాల్,ఎం.మునిరామయ్య,డిర్.మూర్తి టి 2,డీన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో వైభవ్వేతంగా మండల పూజలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగుళం శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో మండల ముగింపు పూజలు ఆదివారం వైభవ్వేత్తంగా నిర్వహించారు.మండల పూజలో భాగంగా చివరి రోజు ఆలయంలో ఉదయం 9 గంటలకు విఘ్నేశ్వర పూజ,పుణ్యావచనం108 శంకువులతో కలస పూజ, హెూమం వంటి క్రతువులను శాస్త్రోత్తంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్త ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక రుత్వికులు బాలాజీ శర్మ , సురేష్ కుమార్ బృందం మండల పూజలను జరిపారు.ప్రధాన హెూమం పూర్తయిన తర్వాత ఉమామహేశ్వర స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి బంగారు ఆభరణాలను తొడిగారు.అనంతరం వందలాదిమంది భక్తుల శివ నామ స్మరణాల మధ్య స్వామివారికి మహాదీపారాధన జరిగింది.ఇరుగుల గ్రామంలో దెబ్బతిన్న శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దాదాపు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో పునర్ నిర్మించారు.ఈ నేపథ్యంలోనే గత ఏప్రిల్ 26వ తేదీన ఆలయంలో మహా కుంభాభిషేక ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు.అప్పటి నుంచి ఆలయంలో ఉమామహేశ్వర స్వామివారికి మండల పూజలు ప్రారంభమయ్యాయి.ఈ క్రమంలో స్వామివారికి కంకణ దారణ జరిగింది.దీంతో ఆలయంలో కొనసాగుతున్న మండల పూజలు ఆదివారంతో ముగిసింది.ఉదయం ప్రారంభమైన మండల పూజలు మధ్యాహ్నం ఒక గంట వరకు కొనసాగింది.అయితే మండల పూజలు చివరి రోజు స్వామి వారి కంకణ ధారణ తొలగించి అభిషేకాలు నిర్వహించారు.మండల పూజలను పురస్కరించుకొని ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలోగ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇరుగుళం సబ్స్టేషన్ పరిధిలో

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగుళం సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలకు జూన్ 17వ తేదీ(నేడు) విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు చెరివి విద్యుత్ శాఖ ఏఈ జగదీష్ పేర్కొన్నారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.సబ్స్టేషన్ మరమ్మతు,11 కెవి విద్యుత్ తీగలు వద్ద చెట్లు తొలగింపు వంటి పనులు నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఆయన చెప్పారు.ఇందులో భాగంగానే ఇరుగుళం, మల్లవారిపాల్యం, ఆరూరు,కొల్లడం ,పెద్దఈటిపాకం, మదనపాల్యం,రాళ్లకుప్పం,వానెల్లూరు తదితర ప్రాంతాలకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వివరించారు.విద్యుత్ వినియోగదారులు దీన్ని గమనించాలని ఆయన కోరారు.

ఇంటి ముంగిటకు కిరాణా సౌకర్యం తెచ్చిన అమేజాన్ ఫ్రెష్

విశాలాంధ్ర- తిరుపతి :

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావస రాలు వంటి తడి పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130ం నగరాలకు విస్తరించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అమేజాన్ ఇండియా. అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు మరియు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హెూషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130ం నగరాల్లో కస్టమర్స్ గొప్ప ఆదాలు ఆనందిస్తారన్నారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ మరియు బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. డైరెక్టర్, అమేజాన్ ఫ్రెషన్ ఇన్ "అమేజాన్ ఫ్రెష్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, మరియు బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుందన్నారు. అమేజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం పై ప్రత్యేకమైన యాప్-ఇన్-యాప్ తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని మరియు తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపోకుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆప్షన్, మరియు రిమైండర్స్ వంటి సౌకర్యవంతమైన ఫీచర్స్ అందిస్తుందన్నారు. ప్రతి నెల 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూ డేస్ తో కస్టమర్స్ తమ నెలవారీ బాస్కెట్ ను విలువతో రూపొందించుకోవచ్చన్నారు.

బిజెపి నేత బిట్ర శివ నారాయణను కలిసిన కుప్పం పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర - కుప్పం : భారతీయ జనతా పార్టీ జిల్లా సమావేశం సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ పాల్గొన్నారని, ఆయన్ని సన్మానించడం జరిగింది అని కుప్పం అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ తరపున పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని బీజేపీ కుప్పం అసెంబ్లీ కో కన్వీనర్ శివశ ంకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డా. ఎన్.ఎస్ తులసి నాథ్, కుప్పం అసెంబ్లీ కన్వీనర్ డా.శివశంకర్, అసెంబ్లీ కో కన్వనర్ బ్యాట్రాయన్ కుప్పం మండల అధ్యక్షులు వడివేలు, గుడిపల్లి మండల అధ్యక్షుడు రామచంద్రుడు, శాంతిపురం మండల అధ్యక్షుడు కాశీనాథ్, రామకుప్పం మండల అధ్యక్షులు వెంకటేష్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని శివశంకర్ తెలిపారు.

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి వెండి ఉయ్యాల బహుకరణ

విశాలాంధ్ర - తిరుపతి : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి తిరుపతికి చెందిన శ్రీ హేమంత్ స్వామివారికి ఏకాంత సేవకు వినియోగించేందుకు రూ 4 లక్షలు విలువైన వెండి ఉయ్యాలను సోమవారం సాయంత్రం బహుకరించారు. ఆలయంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్ కు దాత ఉయ్యాలను అందించారు.

శిశుమందిరంకు నూతన బస్సు,ఆటో ఏర్పాటు

- పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళీరెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరానికి నూతన బస్సు, ఆటో వసతి కల్పించినట్లు ఆ పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళీరెడ్డి అన్నారు. సోమవారం నూతన బస్సు, ఆటోలను పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి శిశు మందిరానికి పరిసర ప్రాంత గ్రామాల విద్యార్థులు, పట్టణానికి దూరంగా ఉన్న విద్యార్థులు స్కూల్ కు వచ్చేందుకు అసౌకర్యానికి గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో వాహన వసతి కల్పించామన్నారు. ప్రధానాచార్యులు రంగనాయకులుమాట్లాడుతూ పాఠశాలలో ప్రత్యేకతలు ఇంగ్లీష్ మీడియంతో పాటు యోగ, కంప్యూటర్, వేదిక్ మ్యాథమెటిక్స్, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక ఆధ్యాత్మిక విలువలు, నెప్-2020 పాఠ్య ప్రణాళిక బోధిస్తున్నట్లు తెలిపారు. నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ రెడ్డి, హితైష్యులు వెలుగులేటి వెంకట సుబ్బారావు, సోమిశెట్టి లక్ష్మీనరసింహా స్వామి, సమితి అధ్యక్షులు వంగా ప్రసాద్ రెడ్డి, సహ కారదర్శి మయూరి శ్యామ్ యాదవ్, కోశాధికారి వాకాటి రామ మోహన్, కమిటీ సభ్యులు సీహెచ్. వెంకట రమణయ్య, సనత్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కృష్ణ, విశ్వేశ్వర రావు, మాతాజీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

హాకీ క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రాంగణంలో తిరుపతి శాప్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సోమవారం ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి గోను సంధ్యారాణి చేతులమీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. గూడూరు పట్టణంలో హాకీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అంపైర్లుగా, కోచ్ లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారని గుర్తు చేశారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేటేటి చంద్రనీల్, శాప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : టీటీడీ ఈవో

విశాలాంధ్ర - తిరుమల :

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసి భక్తులకు టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో జె. శ్యామల రావు చెప్పారు. శ్రీనివాసమంగాపురం, శ్రీవారి మెట్టు మార్గంలో దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు కొంతమంది భక్తులు ఫిర్యాదు చేశారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు, జేఈఓ (విద్యా, వైద్యం) శ్రీమతి గౌతమి పర్యవేక్షణలో టీటీడీ ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద ఉన్న మూడు షాపులను తనిఖీ చేశారు. ఇందులో షాప్ నంబర్-3లో వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తిరుమల, తిరుపతిలలో ఎక్కడైనా భక్తులకు టీటీడీ నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించిన షాప్ నెంబర్ -3 వినోద్ కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, రూ.25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు

విశాలాంధ్ర - తడ : భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు సోమవారం తడ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ముస్లిం సోదరులు పూడి గ్రామ సమీపం లోని మసీదు వద్ద బక్రీద్ సందర్భంగా ఈద్గా మసీదులో ముస్లింలు తక్బీర్ను పటిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా మత గురువు ధార్మిక ఉపన్యాసం చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు అలింగనం చేసుకునీ ఈద్ శుభాకాంక్షలు తెలుపు కున్నారు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ ప్రార్థనలో పాల్గొన్నారు ఆర్థిక ఇబ్బందులు లేని ప్రతి ఒక్కరూ కుర్బానీ ఇవ్వడం ఈ పండుగ యొక్క సాంప్రదాయము అని ముస్లిం సోదరులు పేర్కొన్నారు.

ముక్కంటి సేవలో కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని సోమవారం సత్తెనపల్లె శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర – చౌడేపల్లి : శక్తి స్వరూపిణి బోయ కొండ గంగమ్మను పలువురు తెలుగు దేశం పార్టీ నాయ కులు సోమవారం దర్శించుకున్నారు వారిని ఆలయ మర్యాదలతో అధికారులు ఆహ్వానించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం మండపంలో వేద ఆశీర్వాదం శాలవాలతో సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు సీనియర్ నాయకులు పతిరాజు నాయకులు రెడ్డి ప్రసాద్ పవన్ హరి రాయల్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షనర్ స్కీం (ఏపీ సీపీఎస్) ఎంప్లాయీస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ అతిధిగృహంలో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి.శ్రీనాథ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా రేగంటి దేవానంద్, ప్రధాన కార్యదర్శిగా పీవీ సుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రెడ్డిరాణి... మహిళా విభాగంలో అధ్యక్షురాలుగా సి.మంజుల, కార్యదర్శిగా జి.భారతి, ఆర్థిక కార్యదర్శిగా పి.ఇందిరను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక గౌరవ అధ్యక్షులుగా యువ కిషోర్, గౌరవ సలహాదారుగా ఎస్ భాషా, సహాధ్యక్షులుగా చెంగల్ రాయలు, ఉపాధ్యక్షులుగా బాలచందర్, లక్ష్మీపతి, విశ్వనాథ్, సరిత, అదనపు కార్యదర్శిగా వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా సాయిలక్ష్మి, రాకేష్ బాబు, పరంధామయ్య, సుధాకర్, ట్రెజరర్ గా రెడ్డిరాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మునస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లుగా అల్లూరయ్య, సలీం, విజయలక్ష్మి, ఈశ్వరయ్య, టి. శ్రీనాథ్ నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చంద్రగిరి ఎమ్మెల్యేను కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రగిరిలో 30 ఏళ్ల రికార్డు ను తిరగరాసిన పులివర్తి నానిని ప్రశంసలతో ముంచెత్తారు. బలమైన ప్రత్యర్థి పై గెలుపు కోసం ప్రాణాలు పణంగా పెట్టిన పులివర్తి నాని ఆయన కుటుంబ సభ్యులు పోరాటం చేశారని గుర్తు చేశారు. రికార్డు మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇచ్చారని కితాబిచ్చారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరి పెన్షనర్ స్కీం

ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా ఎన్నిక కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: తెలుగు గంగ కాలనీలోని గెస్ట్ హౌస్ దగ్గర ఏ.పీ.సీ.పి.ఎస్.ఈ.ఎ (ఆంధ్ర ప్రదేశ్ కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్) తిరుపతి జిల్లా కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి శ్రీనాథ్, ఎన్నికల అధికారి సమక్షంలో ఎన్నిక జరుగగా, ఇందులో ఏపీ సీపీఎస్ఈఏ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా రేగంటి దేవానంద, టీచర్, ప్రధాన కార్యదర్శిగా పి వి సుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రెడ్డి రాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మహిళా విభాగం కింద మహిళ అధ్యక్షురాలుగా సి.మంజుల, కార్యదర్శిగా జి.భారతి, ఆర్థిక కార్యదర్శిగా పి.ఇందిరను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నిక కాబడిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు భారంగా ఉన్న ఈ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్(పాత పెన్షన్ విధానం) విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం ఏర్పరిచిన జిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన కార్యవర్గ సభ్యులుగా గౌరవ అధ్యక్షులు యువ కిషోర్, గౌరవ సలహాదారు ఎస్ భాష, సహాధ్యక్షులు చంగల్ రాయలు, ఉపాధ్యక్షులుగా బాలచందర్, లక్ష్మీపతి, విశ్వనాథ్, సరిత, అదనపు కార్యదర్శిగా వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా సాయి లక్ష్మి, రాకేష్ బాబు, పరంధామయ్య, సుధాకర్, ట్రెజరర్ గా రెడ్డి రాని, వర్కింగ్ ప్రెసిడెంట్గా మునస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లుగా అల్లూరయ్య, సలీం, విజయలక్ష్మి, ఈశ్వరయ్య, టి .శ్రీనాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అమరనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

చంద్రగిరి,పూతలపట్టు ఎమ్మెల్యే లు

విశాలాంధ్ర – పలమనేరు : పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని సోమవారం పలువురు కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రధానంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ లు సైతం ఇక్కడికి విచ్చేసి మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక ప్రభుత్వ వైద్యాధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు,రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్, అంగన్వాడి సంఘ నాయకురాళ్లు, వికలాంగ సంఘ నాయకులు, పలువురు పోలీసులతో పాటు తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..మైనారిటీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బక్రీద్ పండుగ సందర్భంగా పలమనేరు నియోజకవర్గం మైనారిటీ సోదరులకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పలువురు మైనారిటీ సోదరులకు ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. త్యాగనిరతికి బక్రీద్ పండుగ ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని చాలామంది మైనారిటీ సోదరులు పార్టీ కార్యాలయానికి విచ్చేసి ఆయన్ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో నాయకులు జిల్లా టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నాగేశ్వర రాజు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, సీనియర్ నాయకులు ఆర్వీ బాలాజీ, బైరెడ్డిపల్లి మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్,పలమనేరు పట్టణ అధ్యక్షులు కుట్టి, పెద్దపంజాణి మండల అధ్యక్షులు ఆనంద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మనోహర్ రెడ్డి మరణం తీరని లోటు

విశాలాంధ్ర – పలమనేరు : పట్టు పరిశ్రమ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పనిచేసి పదవి విరమణ చేసిన, ప్రస్తుతం పలమనేరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మనోహర్ రెడ్డి మరణం తీరని లోటు అని పలమనేరు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు మరియు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు సుబ్రహ్మణ్యం పెల్లి పేర్కొన్నారు. స్థానిక బసవన్న గుడి వీధి నందు వారి నివాసంలో మృతదేహానికి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పదవి విరమణ చెందినప్పటికీ విశ్రాంతి ఉద్యోగులకు వీరు అందించిన సేవలు కొనియాడదగినవని పేర్కొన్నారు. వీరితో పాటు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు నారాయణ, రెడ్డప్ప, దొరస్వామి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడుపేట పట్టణం లోని అగ్రహారపేటలో ఉన్న మారంరెడ్డి అమర్నాధ్ రెడ్డి నివాసంలో సోమవారం ప్రముఖ ఆధ్యాత్మిక మార్గదర్శకులు పద్మభూషణ్ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ విచ్చేశారు.అక్కడికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అన్నారు.తమ నివాసానికి విచ్చేసిన చిన్న జీయర్ స్వామిజీని మారంరెడ్డి అమర్నాథ్ రెడ్డి,బృందమ్మ దంపతులు ప్రత్యేకంగా స్వాగతం పలికి ఆశీర్వాదం పొందుకున్నారు.చిన్న జీయర్ స్వామిని భక్తులు దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతనం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ విజ్ఞానం లేని చదువు ఎందుకు పనికిరాదని విలువలతో కూడిన విద్యను ప్రతి ఒక్కరు అభ్యసించడంతో పాటు మానవసేవే మాధవసేవ అన్న విధంగా తోటివారితో పాటు ప్రతి జీవికి చేతనైన సాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ శ్యాంమ్ సుందర్ రెడ్డి, కనుపూరు ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ సిద్దారెడ్డి, కట్టా సురేశ్‌రెడ్డి, ఈదా రత్నశ్రీ తదితరులు స్వామిజీని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందుకున్నారు.

నిశ్చితార్థం వేడుకకు హాజరైన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయతీకి చెందిన సాంబ శివరావు, రమాదేవిల మనవరాలు పవిత్రకు ముని కుమార్ తో వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా తిరుపతిలోని గంధమనేని శివయ్య కళ్యాణ మండపలో జరిగిన నిశ్చితార్థం వేడుకకు ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. కాబోవు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కార్యకర్త మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, బి.టి.ఆర్ పురంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పరశురాం గత నెల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని బి.టి.ఆర్ పురంకు చేరుకున్నారు. పరశురాం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరశురాం కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పులివర్తి నాని పేర్కొన్నారు. వారి పిల్లల చదువు, కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

కక్షపూరిత రాజకీయాలు చేయం...అభివృద్ధే ఎన్డీఏ అజెండా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని పెద్దకాపు లేవుట్ లో కల్వర్ట్ కమ్ సర్వీస్ రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ నిర్వహించారు. సోమవారం ఉదయం శ్రీనివాసం కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న పెద్దకాపు లేవుట్ పరిధిలోని కల్వర్ట్ నిర్మాణం, 15 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ జరిగింది. పెద్దకాపు లేవుట్ సమస్య ను టిడిపి 11వ డివిజన్ ఇన్చార్జీ కంకణాల రజనీకాంత్ నాయుడు, ఈతమాకుల హేమంత్ కుమార్, బిజేపి రాష్ట్ర అధికారప్రతినిధి సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పులుగోరు మురళీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పెద్దకాపు లేవుట్ ను తిరుమల బైపాస్ రోడ్డును కలిపే సర్వీస్ రోడ్డు ప్రాంతాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరిషా, స్థానిక కార్పోరేటర్ ప్రవళికా రెడ్డి, ఎస్ ఈ మోహన్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓట్లేశారని మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కక్ష కట్టి పెద్దకాపు లేవుట్ కు సర్వీస్ రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు. కల్వర్ట్ లు పూర్తి చేయకుండా స్థానికులను, వ్యాపారవర్గాలను కరుణాకర్ రెడ్డి ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. తన మాట వినని వారు, లంచం ఇవ్వని వాళ్ళపై కక్షతీర్చుకోవడం కరుణాకర్ రెడ్డి నైజం అని ఆయన విమర్శించారు. 22ఏలో పెద్దకాపు లేవుట్ ను చేర్చి ప్రజలను గత ప్రభుత్వం ఇబ్బందుల పాలుజేసిందని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దృష్టికి 22ఏ సమస్య తీసుకెళ్ళి పెద్దకాపు లేవుట్ వాసుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కక్షపూరిత రాజకీయలు తిరుపతిలో ఇకపై చెల్లవని అభివృద్ధే ఎన్డీఏ అజెండా అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్వీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాద్, మబ్బుదేవ నారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, పొలకల మల్లిఖార్జున్, నవీన్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి, వూకా విజయ్ కుమార్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ యాలమూరి శ్రీనివాసుల రెడ్డి, చినబాబు, మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత్ కుమార్, సింగంశెట్టి సుబ్బరాయులు, గాలి పవన్ చౌదరి, మన్నె శ్రీనివాసులు, నెలవాయి మురళీ, సానె రామకృష్ణ తదిరలు పాల్గన్నారు.

జూన్ 19 నుండి 21వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం

విశాలాంధ్ర - తిరుపతి:

తిరుమల శ్రీవారి ఆలయంలో జూన్ 19 నుండి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. అభిషేకాలు, పంచామృత స్నపన తిరుమంజనాల కారణంగా శ్రీదేవి, భూదేవి, శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానసాగమోక్తంగా నిర్వహించే ఉత్సవమే జ్యేష్ఠాభిషేకం. ప్రతి సంవత్సరం జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసే విధంగా స్వామివారికి ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో గల కల్యాణ మండపంలో ఈ ఉత్సవం చేపడతారు. దీనిని 'అభిధేయక అభిషేకం' అని కూడా అంటారు. మొదటిరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. తర్వాత స్వామి, అమ్మవార్లకు వజ్రకవచం అలంకరించి పురవీధుల్లో ఊరేగిస్తారు. రెండో రోజు ముత్యాల కవచ సమర్పణ చేసి ఊరేగిస్తారు. మూడో రోజు కూడా తిరుమంజనాదులు పూర్తిచేసి బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ జ్యేష్ఠాభిషేకంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు బంగారు కవచంతోనే ఉంటారు. జ్యేష్ఠాభిషేకం కారణంగా శ్రీవారి ఆలయంలో జూన్ 21వ తేదీ కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

త్యాగం, దాన గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి :ఎస్వీ యూనివర్శిటీ సమీపంలోని ఈద్గా మైదనాంలో బక్రీద్ సందర్భంగా ముస్లీం ల ప్రార్థనల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ముస్లీంలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అసూయ, ద్వేషం వీడి త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. ముస్లీంలు జరుపుకునే ముఖ్యమైన పండగల్లో బక్రీద్ ఒకటని ఆయన చెప్పారు. త్యాగ గుణం తోపాటు దాన గుణానాన్ని చాటే బక్రీద్ సారాంశాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల్లోనే రాజకీయాలు అని ఎన్నికల తరువాత అభివృద్ధిపై దృష్టి నిలిపామన్నారు. ముస్లీంల సమస్యలను ఒక సోదరుడుగా పరిష్కరిస్తాని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈద్గా స్థల వివాదాన్ని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ నాయకుడు మహబూబ్ బాషా, అలీ ఖాన్, షేక్ అర్షద్ , రఫీ, హరూన్, ఖాజా మోహిద్దీన్, ముస్లీం జేఏసి ఛైర్మన్ ముర్తూజ, సింగంశెట్టి సుబ్బరాయులు, టిడిపి పట్టణాధ్యక్షులు చినబాబు తదితరులు పాల్గొన్నారు.

రుయా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించిన నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి రుయా హాస్పిటల్ సందర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ గారిని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ మాట్లాడుతూ ఏ వన్ సర్వీస్ సబ్ కాంట్రాక్టు ను రద్దు చేయాలని ఇప్పటికే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టారని అయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దల అండదండలతో నేటికీ కొనసాగుతున్నారని ఏ వన్ సర్వీస్ ఆగడాలు చాలా ఎక్కువగా ఉన్నాయని 594 జీవో ప్రకారం జీతాలు చెల్లించకుండా అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించకుండా ఎక్కువ పని గంటలు పని చేయించుకుంటూ తక్కువ మందితో ఎక్కువ పనులు చేయించుకుంటూ ఎక్కువమంది జీతాలు కాజేస్తున్నారని ప్రభుత్వ సొమ్మును అప్పన్నంలా తినేస్తున్నారని ఈ విషయమై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని ఇప్పటికైనా కూటమి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వమైన ఏవన్ సర్వీస్ను రద్దు చేయాలని కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని ఈఎస్ఐ పీఎఫ్ సక్రమంగా వారి వారి అకౌంట్లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని రుయా హాస్పిటల్ కు కావలసిన పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను అవసరం మేరకు తీసుకోవాలని వారు కోరారు సానుకూలంగా స్పందించిన ఆరోగ్య శాఖ మంత్రి అన్ని విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర పారిశుద్ధ్య కార్మిక నాయకులు కిషోర్. జ్యోతి వెంకటలక్ష్మి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీలోని విభాగాలపై ఈవో సమీక్ష

విశాలాంధ్ర -తిరుమల : టీటీడీ ఈవో జె.శ్యామలరావు సోమవారం అన్ని విభాగాధిపతులతో సమగ్రంగా సమీక్షించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ నరసింహ కిషోర్‌తో పాటు టీటీడీ ఉన్నతాధికారులతో ఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, సంతృప్తి చెందేలా సేవలు అందించాలన్నారు. దర్శనం, వసతి, నాణ్యమైన అన్నప్రసాదాలు, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలను అత్యున్నతంగా అందించడం మనందరి బాధ్యత అన్నారు. ఆదివారం తన తనిఖీలో పరిశీలించినప్పుడు, భక్తుల నుండి అందిన అభిప్రాయాలు, వారి అంచనాలను చేరుకోవడానికి మనమందరం ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఉంది " అని ఈవో అధికారులకు పిలుపునిచ్చారు. ప్రతి విభాగంలో చెక్ లిస్ట్, టైమ్‌లైన్, ఫీడ్‌బ్యాక్ యంత్రాంగం ఏర్పాటు చేయడంతో పాటు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌లను సిద్ధం చేయాలని ఆయన జేఈవోను ఆదేశించారు. దర్శనం, ఆన్‌లైన్ కోటా విడుదల, ఆలయానికి సంబంధించి సేవా టిక్కెట్లు, రిసెప్షన్ విభాగంలో వసతి విధానాలు మరియు ఇంజనీరింగ్ పనులపై సంబంధిత అధికారులతో ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఓ తణిఖీలు అంతకు మునుపు టిటిడిఈఓ ముళ్ళకుంట ప్రాంతంలోని వసతి గృహాలు, లడ్డు కౌంటర్లను తణిఖీ చేసి భక్తుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విబిసి సిఇఓ షణ్ముఖ్ కుమార్, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, డిఎల్ఓ వీర్రాజు, సిఇ నాగేశ్వరరావు మరియు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ పదవికి యారాశి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా

- అదే బాటలో పాలకమండలి సభ్యులు రాజీనామాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలో వెలసిన సత్యదేవత శ్రీ మూల స్థానఎల్లమ్మ ఆలయ చైర్మన్ పదవికి యారాసి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా చేశారు. అదే బాటలో పాలకమండలి సభ్యులు కూడా రాజీనామాలు చేశారు. మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి సహకారంతో టీటీడీ, ఎండోమెంట్, తుడా, ఎమ్మెల్యే నిధులతో ఆలయ పునర్నిర్మాణం కొరకు భక్తులు (దాతలు) విరాళాలుతో చరిత్రలో నిలిచిపోయే విధంగా మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వేసి ఆలయ సాంప్రదాయాలు పాటిస్తూ భక్తులకు సౌకర్యాలు,అభివృద్ధి పను లు చేపట్టి పూర్తి చేసామని పేరాసి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం భక్తులకు దాతలతో ఉచిత అన్నదానం, ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో సాయంత్రం కొత్తగా ఊంజల సేవ ఏర్పాటులాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన యారాశి ప్రభుత్వం మారటంతో తప్పని పరిస్థితుల్లో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేస్తున్నట్లు యారాశి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశానని పేర్కొన్నారు. చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఆలయం అభివృద్ధి కొరకు పాలకమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ఉన్న ఆలయం చిన్నది కావడంతో భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో దర్శనం చేసుకునేందుకు భక్తులు అవస్థలు పడుతుండడంతో ఈ సమస్యను పరిష్కరించాలని దిశగా ముందు తరాల వారికి కూడా ఇబ్బంది కలగకుండా మాజీ ఎమ్మెల్యే సహకారం మరియు దాతల సహకారంతో నిర్మాణంతో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం పునర్నిర్మాణం పనులు రాతి కట్టడంతో చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా దాతల సహకారంతో ప్రతి శుక్రవారం భక్తులకు ఉచిత అన్నదానం, సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవా కార్యక్రమం నూతనంగా పాలక మండలి సభ్యుల ఆమోదంతో నూతనంగా ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. చంద్రగిరి గ్రామ దేవతగా వెలిసిన మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ముఖ్యంగా రాహుకాలం పూజలు. అలాగే మద్యపానం (మందు) మానేందుకు ఇక్కడ వచ్చి పూజలు చేసి అమ్మవారి దారం కట్టుకుంటే మందు మానేస్తారని భక్తుల నమ్మకంతో ఉభయ తెలుగు రాష్ట్రాలు మరియు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకుంటున్నారని అన్నారు. ఇందుకు ఆలయ చైర్మన్ గా భక్తులకు సేవ చేసే భాగ్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా మాజీ చైర్మన్ మోహిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ వో పుట్ట రామకృష్ణారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు తో కలిసి పార్థానులు చేస్తున్నమన్నారు జయకు మార్ రాష్ట్రవాణిజ్య విబాగ్యం కార్యనివాహనా కార్యదర్శి,మరియు ఆ.జె.అహమద్,రఫీ తిరుపతి మైనార్టీ సిటీ ప్రెసిడెంట్ మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు...